www.jananinadam.com

Follow:

జననినాదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం - సామాన్యుడి అయుధం



మంగళవారం 13-10-2026

సంపుటి : 2 సంచిక : 156

ఆసిఫాబాద్ Asifabad

హైదరాబాద్ Hyderabad


ఎడిటర్ : జాధవ్ రోహిదాష్

Editor: JADAV ROHIDAS

పేజీలు : 04

వెల: రూ.2.00

Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com



రష్యా - ఉక్రెయిన్ మధ్య ఇంధన రంగ కాల్పుల విరమణకు అంగీకారం

డోనాల్డ్ ట్రంప్

న్యూయార్క్ 12: రష్యా – ఉక్రెయిన్ మధ్య ఇంధన రంగంలో కాల్పుల విరమణకు అంగీకారం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ ప్రకటనను ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ స్వాగతించారు. ఇది అందరికీ మంచి వార్త అని వెల్లడించారు. రష్యా ఇంధన మౌలిక సదుపాయాలపై దాడి చేయకుండా ఉండేందుకు ఉక్రెయిన్ సిద్ధంగా ఉందని అన్నారు.

ఈడీ, సీబీఐ సరిపోక ఈసీని

వాడుకుంటున్నారు

కేంద్రంపై రేవంత్ రెడ్డి ఫైర్

- కేంద్ర ప్రభుత్వం ఈసీని దుర్వినియోగం చేస్తోందన్న సీఎం రేవంత్

- ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పేరుతో బీజేపీ వ్యతిరేకుల ఓట్ల తొలగిస్తున్నారని ఆరోపణ

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు



ఢిల్లీ,: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలు సరిపోవన్నట్లుగా ఇప్పుడు మోదీ సర్కార్ ఎన్నికల కమిషన్‌ను (ఈసీ) కూడా దుర్వినియోగం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (SIR) ప్రక్రియను అడ్డం పెట్టుకుని బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లను తొలగించే బాధ్యతను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ)



ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఛార్జిలసమీక్షకు ప్రభుత్వంనిర్ణయఉపముఖ్యమంత్రిభట్టివిక్రమార్కసూచనల మేరకుత్వరలో ఉన్నతాధికారు లతో సమావేశం

ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆర్టీసీ

-మెట్రో కామన్ పాస్ ఛార్జీల పునఃపరిశీలన

-మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ 12: ఇటీవల ప్రారంభించిన ఆర్టీసీ – మెట్రో కామన్ పాస్ ఛార్జీలను పునఃపరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కామన్ పాస్ ఛార్జీలు అధికంగా ఉన్నాయంటూ ప్రజల నుంచి వరుసగా ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ప్రజల అభిప్రాయాలను, వాస్తవ పరిస్థితులను సమీక్షిస్తున్నామని వెల్లడించారు.ప్రస్తుతం అమల్లోకి తీసుకొచ్చిన కామన్ పాస్ ధరలు రోజువారీ పాస్‌కు రూ.400 కాగా, ఇందులో మెట్రో వాటా రూ.300, ఆర్టీసీ వాటా రూ.100గా ఉంది. అదేవిధంగా నెలవారీ కామన్ పాస్ ధర రూ.8,500 కాగా, ఇందులో



నేపాల్‌లో మళ్లీ వరదల

బీభత్సం

కొట్టుకుపోయిన పలు ఇండ్లు, వంతెనలు

కాఠ్మాండూ: మధ్య నేపాల్‌లోని ఓ నదిలో ఆదివారం సంభవిం చిన భారీ ఆకస్మిక వరదలు పలు ఇండ్లను, మౌలిక సదుపా యాలను ముంచెత్తడంతో తీర ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాం తాలకు తరలివెళ్లాలని నేపాల్ అధికారులు హెచ్చరించారు. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు.గోర్ఖా జిల్లాలోని చుమ్నిబి గ్రామంలో కొండచరియలు విరిగిప డటంతో బుధి గండకి నది ప్రవాహం ఉ ప్పొంగి, దిగువ ప్రాంతాలలో తీవ్ర వరదల కు దారి తీసిందని అధికారు లు తెలిపారు. ఈ నేపథ్యంలో నది దిగువ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాల ని కోరామని గోర్ఖా జిల్లా ఉన్నతాధికారి ధర్మేంద్ర కుమార్ పేర్కొన్నారు. వరదల ఉధృతికి పలు ఇండ్లు, రెండు వేలాడే వంతెనలు కొట్టుకుపోయాయని, ఒక జల విద్యుత్ ప్రాజెక్టు దెబ్బతిన్నదని మిశ్రా తెలిపారు.

- ఈసీ చేపట్టిన ఓటర్ల జాబితా సవరణపై సుప్రీంకోర్టులో పిటిషన్

- రాహుల్ గాంధీ సహా 11 మంది 'ఇండియా' కూటమి నేతల పిటిషన్

- ఓటర్లను భారీగా తొలగించారని, అవకతవకలు జరిగాయని ఆరోపణ

- సీజేఐ సూచన మేరకే కోర్టును ఆశ్రయించినట్లు వెల్లడించిన రాహుల్

- విపక్షాల ఆరోపణలు నిరాధారమంటూ బీజేపీ ఎదురుదాడి



ఎస్ఐఆర్ రగడ..

సుప్రీం మెట్లెక్కిన ఇండియా కూటమి నేతలు

ఢిల్లీ,: కేంద్ర ఎన్నికల సంఘం (ECI), ప్రతిపక్షాల మధ్య కొనసాగుతున్న వివాదం మరింత ముదిరింది. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - SIR) ప్రక్రియలో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ 'ఇండియా' కూటమి నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా 11 మంది సీనియర్ నేతలు సోమవారం సర్వోన్నత న్యాయస్థానంలో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ నేత సౌగతా రాయ్, శివసేన (యూబీటీ) నాయకుడు సంజయ్ రౌత్, సీపీఎం నేత ఎం.ఏ. బేబీ, సీపీఐ నేత డి. రాజా, జేఎంఎం నాయకురాలు మహువా మాఝి, ఎన్సీపీ (ఎస్పీ) నేత సుప్రియా సూలే, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ నేత ఈ.టీ. మహ్మద్ బషీర్ పిటిషనర్లుగా ఉన్నారు. ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్, ఇతర కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషిలను ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటిషన్ ప్రస్తుతం సుప్రీం కోర్టులో విచారణకు రావలసి ఉంది.అంతకుముందు ఢిల్లీలోని కాంగ్రెస్‌ప్రధాన కార్యాలయంలో రాహుల్ గాంధీ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలపై భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్యకాంత్‌కు లేఖ రాశామని, అయితే అధికారికంగాపిటిషన్ ద్వారా కోర్టును ఆశ్రయిం చాలని ఆయన సూచించారని రాహుల్ వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ నిష్పాక్షికతపై, ప్రజాస్వా మ్యంపై

ఇది ఓట్ల దొంగతనమే



2వ పేజీలో...

మంత్రి శ్రీధర్ బాబు

ఓటర్ల జాబితా సవరణపై ఢిల్లీలో కాంగ్రెస్ నిరసన ఆందోళనలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, నేతలు

సీఈసీని తొలగించాలని డిమాండ్

హైదరాబాద్: కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియకు వ్యతిరేకంగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో భారీ నిరసన చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఓట్ల దొంగతనానికి పాల్పడుతోందని ఆరోపిస్తూ, సుప్రీంకోర్టు వరకు మార్చ్ చేస్తామని ఈ సందర్భంగా నేతలు హెచ్చరించారు. ఏఐసీసీ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి

పొన్నం ప్రభాకర్ సవాల్ కు

రాంచందర్ రావు స్పందన



ఏ సమయానికి వస్తారో చెప్పండి

రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) కార్యాలయం వద్దకు నేను వస్తా..

మంత్రి పొన్నం ప్రభాకర్ కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రానీచందర్ రావు ప్రతి సవాల్

హైదరాబాద్ అక్టోబర్ 12: పొన్నం సవాల్ ను స్వీకరిస్తున్నా..ఏ సమయానికి వస్తారో చెప్పండిరాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) కార్యాలయం వద్దకు నేను వస్తా..మంత్రి పొన్నం ప్రభాకర్ కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రానీచందర్ రావు ప్రతి సవాల్ విసిరారు. xబీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఆయాన్స్ మీడియా సమావేశం లో మాట్లాడుతూఓట్లు తొలగించారంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు నాకు విసిరిన సవాల్‌ను నేను స్వీకరిస్తున్నాను, ఆయన ఛాలెంజ్‌కు నేను పూర్తిగా సిద్ధంగా ఉన్నాను.ఎక్కువ మందిని కూడా అక్కర్లేదు, ఓట్లు తొలగించబడ్డాయని చెబుతున్న కనీసం పది మందిని సీఈవో ఆఫీసుకు తీసుకురండి.నాకు తెలిసి మీ వెంట తీసుకురావడానికి మీ మజ్లిస్ దోస్తులు.. అసదుద్దీన్ ఒవైసీ, అక్బరుద్దీన్ ఒవైసీలే మీకు దిక్కు, వాళ్లనైనా సరే వెంట తీసుకురండి.మీరు తీసుకొచ్చే ఆ పది మంది ఓటర్ల వివరాలను అక్కడికక్కడే కంప్యూటర్లలో చెక్ చేద్దాం, అసలు ఓటు లేదో లేక డిలీట్ అయిందో తేల్చుకుందాం.నిజంగానే ఎవరిదైనా అర్హులైన ఓటు తొలగించబడిందని



రోడ్లపై కాదు.. ఆధారా

2వ పేజీలో...

ఈసీ వద్దకు వెళ్లండి

ఎంపీ ఈటల రాజేందర్

2వ పేజీలో...

**ఢిల్లీలో ఇండియా కూటమి నిరసనలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందనఆందోళనలతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని వ్యాఖ్యఆధారాలుంటే ఎన్నికల నంఘాన్ని కలవాలని ప్రతిపక్షాలకు సూచనఇండియా కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలో చేపట్టిన నిరసన కార్యక్రమాలపై బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఈ ఆందోళనల వల్ల రాజధాని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రతిపక్ష నేతలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈరోజు ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఈటల... ప్రతిపక్షాల తీరుపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు.ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు చేసేవారు, అందుకు సంబంధించిన ఆధారాలతో ఎన్నికల సంఘాన్ని సంప్రదించాలని ఈటల సూచించారు. ''ఎన్నికల నంఘం నుంచి అపాయింట్‌మెంట్ తీసుకుని, మీ వద్ద ఉన్న ఆధారాలను సమర్పించండి. అంతేగానీ, ఇలా రోడ్లెక్కి ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదు" అని ఆయన అన్నారు. గతంలో బీహార్‌లో 'ఓట్ల దొంగతనం' జరిగిందని ఇలాగే ఆరోపించారని, కానీ దాని ఫలితం ఏమైందో గుర్తుచేసుకోవాలని అన్నారు. బీహార్ ఎన్నికల నుంచి ఇండియా కూటమి గుణపాఠం నేర్చుకోవాలని ఈటల హితవు పలికారు. ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా

ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆర్టీసీ

-మెట్రో కామన్ పాస్ ఛార్జీల పునఃపరిశీలన

మొదటిపేజీ తరువాయి...

మెట్రో వాటా రూ.7,000, ఆర్టీసీ వాటా రూ.1,500గా నిర్ణయించారు.అయితే ఈ ఛార్జీలు సామాన్య ప్రజలకు భారంగా ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు ఛార్జీలను పునఃపరిశీలించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. వాస్తవ పరిస్థితులను పరిశీలించి, ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆర్టీసీ – మెట్రో కామన్ పాస్ ధరలను నిర్ణయించే అంశంపై త్వరలో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు ఆర్టీసీ, మెట్రో సేవలను ప్రజలు విస్తృతంగా వినియోగించుకునేలా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ప్రయాణికులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరేలా, వారి అవసరాలకు అనుగుణంగా, సౌకర్యవంతమైన ధరలతో కామన్ పాస్ విధానం అమలయ్యేలా తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.ఆర్టీసీ – మెట్రో కామన్ పాస్ ద్వారా ప్రజా రవాణాను మరింత అభివృద్ధి చేసి,



ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రజలపై అదనపు ఛార్జీల భారం మోపడం ప్రభుత్వ లక్ష్యం కాదని, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

ఈడీ, సీబీఐ సరిపోక ఈసీని వాడుకుంటున్నారు

మొదటిపేజీ తరువాయి...

జ్ఞానేశ్ కుమార్‌కు అప్పగించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. 1950లో ప్రజలకు ఓటు హక్కు కల్పించడానికి తీసుకొచ్చిన ఈ ప్రక్రియను, ఇప్పుడు బీజేపీ తన వ్యతిరేకుల ఓట్లను తొలగించడానికి వాడుకుంటోందని విమర్శించారు. ఈ చర్యల ద్వారా.. బీజేపీని వ్యతిరేకించే యువత, నిరుద్యోగులు, పేదలను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఈసీలోని మిగతా ఇద్దరు కమిషనర్లు ఎస్ఐఆర్ ప్రక్రియలోని లోపాలను వ్యతిరేకించారని, దీనివల్ల జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు బయటపడ్డాయని రేవంత్ రెడ్డి తెలిపారు. అలాంటి అధికారిని తొలగించడానికి ప్రధాని నరేంద్ర మోదీకి అభ్యంతరం ఎందుకని ఆయన ప్రశ్నించారు. బీజేపీ మత, ప్రాంతీయ ప్రాతిపదికన ప్రజలను విభజించి, ధనవంతులు-బీజేపీ మద్దతుదారులు ఒకవైపు, పేదలు-గిరిజనులు-బీజేపీ వ్యతిరేకులు మరోవైపు అనేలా రెండు వర్గాలుగా చూస్తోందని ఆరోపించారు. ఈ పరిస్థితిని మరో స్వాతంత్ర్య సంగ్రామంగా అభివర్ణించిన రేవంత్, రాహుల్ గాంధీ చేపట్టిన 'జ్ఞానేశ్ కుమార్ గో బ్యాక్' ఉద్యమం దేశాన్ని కాపాడుతుందని అన్నారు. గతంలో జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని రాహుల్ గాంధీ వ్యతిరేకించిన విషయాన్ని కూడా ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

పొన్నం ప్రభాకర్ సవాల్ కు రాంచందర్ రావు స్పందన


మొదటిపేజీ తరువాయి...

నిరూపించండి.,ఎవరికీ ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా, క్షేత్రస్థాయి ఎంక్వైరీ లేకుండా ఏ ఒక్క ఓటు కూడా తొలగించే అవకాశమే లేదు.రాష్ట్రంలో సమస్యలతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, పరిష్కరించాల్సింది పోయి మంత్రులంతా బాధ్యత లేకుండా ఢిల్లీకి పరిగెత్తారు.గోవాలో రేవంత్ రెడ్డి బీజేపీని 'రావణుడు' అని, కాంగ్రెస్ ను 'రాముడు' అని మాట్లాడటం ఆయన అవివేకానికి పరాకాష్ట.రాక్షస ప్రవృత్తి ఎవరిదో దేశ చరిత్ర చూస్తే తెలుస్తుంది, ఎమర్జెన్సీ విధించి, అమాయకులను జైళ్లలో పెట్టి, అరాచకాలు సృష్టించింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారురాముడి ఉనికినే ప్రశ్నించి, సుప్రీంకోర్టులో రామాలయ నిర్మాణానికి వ్యతిరేకంగా పెద్ద పెద్ద అఫిడవిట్లు దాఖలు చేసి అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీ కాదా?అయోధ్యలో భవ్య రామాలయ నిర్మాణం పూర్తయి ప్రాణప్రతిష్ట జరిగితే.. రాముడి జన్మభూమికి రాహుల్ గాంధీ వెళ్లలేదు, రేవంత్ రెడ్డి వెళ్లలేదు, మీ కాంగ్రెస్ నాయకుల్లో ఎవరైనా వెళ్లారా?రాజకీయ స్వార్థం కోసం దేవుళ్లను, దేవతలను కాంగ్రెస్ నాయకులు హేళన చేయడాన్ని వెంటనే ఆపాలి; హిందూ సమాజం ఇలాంటి విమర్శలను ఎప్పటికీ సహించదు.జూబ్లీహిల్స్ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి స్వయంగా "ముస్లిం ఈజ్ కాంగ్రెస్.. కాంగ్రెస్ ఈజ్ ముస్లిం" అని బహిరంగంగానే ప్రకటనలు చేశారు.. ఓటు బ్యాంక్ రాజకీయాల కోసమే ఇలాంటి ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తున్నారు.మొన్నటికి మొన్న "రాముడు రిచ్ మ్యాన్స్ గాడ్ (ధనికుల దేవుడు).. శివుడు పూర్ మ్యాన్స్ గాడ్ (పేదవాళ్ల దేవుడు)" అని దేవుళ్ల వర్గ విభజన తెస్తూ మాట్లాడిన చరిత్ర కాంగ్రెస్ నేతలది..అలాంటి వ్యక్తులకు ఇప్పుడు సడన్‌గా గోవాకు వెళ్లగానే శ్రీరాముడు గుర్తొచ్చారా?ముస్లిం ఈజ్ కాంగ్రెస్.. కాంగ్రెస్ ఈజ్ ముస్లిం" అని చెప్పే రేవంత్ రెడ్డికి అసలు శ్రీరాముడి పేరు ఎత్తే అర్హతే లేదు; మీకున్న ఆ రాక్షస లక్షణాలకు, ఆ వైఖరికి మీకు ఒసామా బిన్ లాడెన్ సరిపోతాడు తప్ప శ్రీరాముడు ఎట్లా అవుతాడు?ఇక్కడ తెలంగాణలో ఉండి రాముడి గురించి మాట్లాడితే తమ మిత్రపక్షమైన మజ్లిస్ (ఎంఐఎం) వాళ్ల మనసులు ఎక్కడ నొచ్చుకుంటాయోనన్న భయంతోనే.. రేవంత్ రెడ్డి హైదరాబాద్ వదిలి, ప్రత్యేకంగా గోవాకు వెళ్లి రాముడి పేరుతో ఈ రాజకీయ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు.

నీటి వనరుల వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

జనినినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 12: ప్రస్తుతం నెలకొన్న ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం ఉన్నందున నీటి వనరుల వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తంలో భాగంగా అన్ని జిల్లాలలోని రైతు వేదికలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా లోటు వర్షపాతం నమోదు అయినందున నీటి వినియోగంపై అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రజలలో నీటి పొదుపు పై అవగాహన కల్పించాలని తెలిపారు. రబీ సీజన్ లో రైతులు వరి సాగు చేయవద్దని, బిందు సేద్యంతో ఆయిల్ పామ్, కూరగాయలు వంటి తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేయాలని తెలిపారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, ఊట కుంటలు, పంట కుంటల పనులు చేపట్టి జల వనరులను కాపాడుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని 315 మండలాలలో లోటు వర్షపాతం నమోదు అయిందని, వచ్చే వర్షాకాలం నాటికి త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా నీటిని పొదుపుగా వినియోగించాలని తెలిపారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరాపై సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, భూగర్భ జల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు గ్రౌండ్ లెవెల్ నివేదికలను సమర్పించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతుందని తెలిపారు.హాజీపూర్ మండలం గుడిపేటలోని రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా పశు వైద్య శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి యాకూబ్, జిల్లా వ్యవసాయ అధికారి





నుంరేఖ, జిల్లా ఉద్యానవన అధికారి అనిత లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎల్ నినో ప్రభావం, లోటు వర్షపాతం నమోదు, నీటి లభ్యత, వరి మినహా ఆరుతడి, ఆయిల్ పామ్, పందిరి సాగు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రసార మాధ్యమాలు, కళాజాత బృందాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి అప్రమత్తం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

రోడ్లపై కాదు.. ఆధారాలతో ఈసీ వద్దకు వెళ్లండి

మొదటిపేజీ తరువాయి...

వ్యవహరిస్తూ పోరాడటం నేర్చుకోవాలని ఆయన సూచించారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ 'చలో ఢిల్లీ – మార్చ్ ఫర్ డెమోక్రసీ' పేరుతో ఇండియా కూటమి సుప్రీంకోర్టుకు పాదయాత్ర తలపెట్టిన విషయం తెలిసిందే. ఈ నిరసనల కారణంగా ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించడంతో పాటు, కొన్ని మెట్రో స్టేషన్లను మూసివేశారు.

ఇది ఓట్ల దొంగతనమే

మొదటిపేజీ తరువాయి...

శ్రీధర్ బాబు మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం ఎస్ఐఆర్ ను అడ్డుపెట్టుకుని, తమకు వ్యతిరేకంగా ఉన్న అర్హులైన ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తోందని, ఇది ఓట్ల దొంగతనమేనని తీవ్రంగా విమర్శించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఈసీని పదవి నుంచి తొలగించే వరకు తమ పోరాటం ఆగదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. హిందుస్థాన్ టైమ్స్, పీటీఐ కథనాల ప్రకారం, సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఇండియా కూటమి నేతలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారని రాహుల్ గాంధీ వెల్లడించారు. ప్రజాస్వామ్యంలో ఓట్లు తొలగించడం దారుణమని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. 'ఓట్ బచావో, దేశ్ బచావో' నినాదంతో ఈ దేశవ్యాప్త ఆందోళనను కాంగ్రెస్ ఉద్ధృతం చేసింది.

ఎస్ఐఆర్ రగడ..

మొదటిపేజీ తరువాయి...

జరుగు తున్న దాడిపై ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు తమతో కలిసి రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్ష నేతలు సుప్రీంకోర్టు వైపు నిరసన ర్యాలీ చేపట్టారు.విపక్షాల ఆరోపణలు నిరాధారం: బీజేపీ 'ఇండియా' కూటమి ఆరోపణలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. ఈ వివాదాన్ని విపక్షాలు రాజకీయ ప్రదర్శనగా మార్చాయని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గురు ప్రకాశ్ పాశ్వాన్ విమర్శించారు. ఆయన ఐఏఎన్ఎస్‌తో మాట్లాడుతూ, "విపక్షాల ఆరోపణలు పూర్తిగా నిరాధారం. వారు అబద్ధాలు చెబుతున్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు ఇప్పటికే తీర్పు ఇచ్చింది" అని స్పష్టం చేశారు.

సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలి.

- రోడ్డు ప్రమాదాల నివారణపై అన్ని స్థాయిల అధికారులు మరింత దృష్టి సారించాలి.
- దుర్గా నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలి.
- విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలు....
- - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల12: నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా సమర్థవంతంగా పని చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా గా ఎస్పి మాట్లాడుతూ.... పెండింగ్ కేసులపై పోలీస్ అధికారులు తీసుకొన్న ప్రత్యేక చోరవతో పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించారని అన్నారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. అవసమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. గాఅ/గా కేస్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోక్సో యాక్ట్ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి అని తెలిపారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు



ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. అక్రమ కార్యకలాపాలు అయిన గుట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా, ఖఆ రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు. వచ్చే నెల 4 వ తేదీన ప్రారంభంకానున్న దుర్గా నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలు...
విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరగడంలో ప్రముఖ పాత్ర వహించిన , రాజీ పడదగిన కేసులలో లోక్ అదాలత్ లో పరిష్కరించేందుకు కృషి చేసిన పోలీస్ అధికారులను మరి సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

టీఆర్ఎస్‌లోకి బీఆర్ఎస్ నాయకులు

జన నినాదం, ఇచ్చోడ 12: మండలంలోని గేర్జం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)లో చేరారు. ఆదిలాబాద్ జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షుడు, బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు తన క్యాంపు కార్యాలయంలో వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించడంతో పాటు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడమే పార్టీ లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రాథోడ్ బాపురావును శాలువాతో సన్మానించారు.



కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గంజాయి విచారణకు పోలీసులు పైమూకుమ్మడి దాడి



ఆదిలాబాద్12: ఆదిలాబాద్‌జిల్లా సిరికొండ మండలం వాయిపేట్‌లో గంజాయి విచారణకు వచ్చిన పోలీసులపై గ్రామస్తులు దాడికి పాల్పడ్డారు. ఘటన లో సీఐ, ఏఎస్ఐ సహా నలుగురు పోలీసులకు గాయాలు అయ్యాయి. పెరట్లో 18 గంజాయి మొక్కలు సాగు చేస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు తదుపరి విచారణ కోసం పోలీసు బృందం గ్రామానికి వెళ్లింది. గంజాయి సమాచారం ఎవరిచ్చారంటూ పోలీసులను గ్రామస్థులు నిలదీసారు. మహిళలతో కలిసి రాళ్లు, కర్రలతో దాడి చేశారని పోలీసుల వాదన. పోలీసు వాహనంతో పాటు ఫోన్లు ధ్వంసం అయ్యాయి. పోలీసులే కులం పేరుతో దూషించారంటూ ఆదివాసీల ఆరోపణ. గాయపడిన పోలీసులకు ఆదిలాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.



ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు

రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యమివ్వాలి
నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలి
వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కె. హరిత




జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12: రాబోయే రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ కె. హరిత అధికారులకు సూచించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యమివ్వాలని, తక్కువ నీటితో వండే పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ వ్యవసాయానికి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కె. హరిత పాల్గొన్నారు. జన్కాపూర్ రైతు వేదికలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్‌తో కలిసి ఆమె ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయం, తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరా, పశుగ్రాసం తదితర రంగాల్లో ఎదురయ్యే సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించడంపై సమావేశంలో చర్చించారు.నీటి వినియోగంపై అప్రమత్తంగా ఉండాలి.ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్న నేపథ్యంలో రైతులకు వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు తగిన సూచనలు అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. అందుబాటులో ఉన్న నీటి నిల్వలను దృష్టిలో ఉంచుకొని పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ ఏడాది సాగునీటి ప్రాజెక్టులకు ఆశించిన స్థాయిలో నీరు చేరలేదని, రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పెరిగే విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా వ్యవస్థను సిద్ధం చేసుకోవాలని తెలిపారు.పశువులు, మత్స్య సంపదకు నష్టం కలగకుండా చర్యలు కరువు పరిస్థితులు ఏర్పడితే పశువులకు తాగునీరు, పశుగ్రాసం అందుబాటులో ఉండేలా చూడాలని మంత్రి సూచించారు. నీటి కొరతతో మత్స్య సంపదకు నష్టం కలగకుండా సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశాలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని తెలిపారు. వీజీ రామ్ జీ పథకం ద్వారా జలసిరి కార్యక్రమం కింద ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, ఊట కుంటల నిర్మాణానికి సంబంధించిన పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. ఆరుతడి పంటలతో ప్రయోజనాలుఈ సందర్భంగా కలెక్టర్ కె. హరిత మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ నీటి అవసరమయ్యే పంటలను సాగు చేయాలని సూచించారు. నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుంటే సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు వంట నష్టాలను కొంతవరకు నివారించవచ్చన్నారు. వీజీ రామ్ జీ పథకం ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఆదర్శ రైతు ప్రశాంత్ రామోహన్ ఆరుతడి పంటల సాగు ద్వారా కలిగే ప్రయోజనాలు, వాటి లాభదాయకత గురించి వివరించారు. రైతులు మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతుల్లో మార్పులు చేసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. విపత్కర పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించేందుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు.కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి బి. దత్తరావు, వ్యవసాయ అధికారి వెంకటి, ఉద్యానవన శాఖ అధికారి నదీమ్ ఉద్దీన్, పశుసంవర్ధక, మత్స్య, ఇరిగేషన్, విద్యుత్ శాఖల అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, రైతులు తదితరులు పాల్గొన్నారు.



భూ పరిపాలన పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 12: భూ పరిపాలన పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ప్రభుత్వ భూములలో ఉన్న అర్హమైన ఖాళీ స్థలాలు, ఇండ్లు, ప్లాట్ల రిజిస్ట్రేషన్, పట్టణ భూ గరిష్ఠ పరిమితి, భూముల క్రమబద్ధీకరణ దరఖాస్తులు, సింగరేణి బొగ్గు గనుల పరిధిలోని భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, జీ.ఓ. నెం.59కు సంబంధించిన మార్గదర్శకాల అమలుపై సమావేశం నిర్వహించి, గ్రామాల రీ-సర్వే పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ మెమోల ప్రకారం పెండింగ్ దరఖాస్తుల పరిశీలన, అర్హత కలిగిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ, నిర్దేశిత నిబంధనలు, కోర్టు ఆదేశాలకు అనుగుణంగా తీసుకోవలసిన చర్యలు, గ్రామాల రీ-సర్వే పనుల పురోగతి ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. భూముల రీ సర్వే ప్రక్రియలో భాగంగా సర్వే బృందాలను ఏర్పాటు చేసి, తగు శిక్షణ అందించాలని, నాయబ్ తహసిల్దార్ నుండి జూనియర్ అసిస్టెంట్ వరకు సర్వే విధానం, పరికరాల ఉపయోగం పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వ భూములలోని అర్హమైన ఖాళీ స్థలాలు, ఇళ్లు, ప్లాట్ల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని సూచించారు. యుఎల్‌సి, భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. సింగరేణి బొగ్గు గనుల పరిధిలోని భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో ప్రభుత్వ ఆదేశాలు, నియమ నిబంధనలను పాటించాలని సూచించారు. జి.ఓ.నెం.59కు సంబంధించిన మార్గదర్శకాల అమలును అమలు చేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో ప్రభుత్వ మార్గదర్శకాలు, సంబంధిత చట్టాలు, నిబంధనలు, కోర్టు ఆదేశాలను అమలు చేయాలని తెలిపారు.జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ భూముల రీ సర్వే, అర్హమైన ఖాళీ స్థలాలు, ఇండ్లు, ప్లాట్ల రిజిస్ట్రేషన్, పట్టణ భూ గరిష్ఠ పరిమితి, భూముల క్రమబద్ధీకరణ దరఖాస్తులు, సింగరేణి బొగ్గు గనుల పరిధిలోని భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, జీ.ఓ. నెం.59 అమలులో ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్, బి-సూపరింటెండెంట్ అతీష్, డి-సూపరింటెండెంట్ కవిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు!

30 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12: ప్రజావాణికి వచ్చే అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి ఆమె ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వర చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.వివిధ సమస్యలపై వినతులుఆసిఫాబాద్ మండలం తుంపెల్లికి చెందిన షేక్ జావిద్ ఓ పథకం కింద ప్రయోజనం మంజూరు చేయాలని కోరారు. చింతలమానేపల్లి మండలం బాబాసాగర్‌కు చెందిన బొబ్రగడే మచిందర్ బూరుగూడలోని బీఈడీ కళాశాలలో చదువు పూర్తి చేసినందున టీసీ ఇప్పించాలని అర్జీ ఇచ్చారు. కెరమెరి మండలం చౌపన్‌గూడకు చెందిన ఆత్రం రాము కె.ఫారం జారీ చేయాలని కోరారు. వాంకిడి మండలం తేజాపూర్‌కు చెందిన వైరగడే వెంకటేష్ ప్రధానమంత్రి స్వయం ఉపాధి పథకం కింద డెయిరీ ఫారం నిర్మాణానికి గ్రామపంచాయతీ నుంచి ఎన్‌వోసీ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. కౌటాల మండలం ముత్యంపేటకు చెందిన అల్లూరి చైతన్య దివ్యాంగ పింఛను మంజూరు చేయాలని కోరారు. సిర్పూర్(టి) మండలం లక్ష్మీపూర్‌కు చెందిన సాన తిరుపతి తన భూమి పట్టాను ఇతరులు అక్రమంగా మార్చుకున్నారని, సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని అర్జీ సమర్పించారు.విధులకు గైర్హాజరుపై ఆగ్రహంప్రజావాణి కార్యక్రమానికి గైర్హాజరైన 30 మంది జిల్లా అధికారులకు కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రతి ప్రభుత్వ శాఖ జిల్లా అధికారి తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. సరైన సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైతే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 12: ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణంలోని ఆర్కా బేకరీలో పని చేస్తున్న ఉద్యోగులు తమకు గత 3 నెలలుగా రావలసిన జీతాలను ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం కొత్తహరిపేట గ్రామానికి చెందిన భానోత్ దేశాయ్ తనకు గ్రామంలో గల భూమి నిషేధిత జాబితాలో చూపుతోందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం మల్లంపేట గ్రామానికి చెందిన కొండ్ర సుదర్శన్ తమ గ్రామంలో జరిగిన గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వేమనపల్లి మండలం సంపుటం గ్రామానికి చెందిన కుబిడే వెంకటేశం రైతులతో కలిసి నీల్వాయి ప్రాజెక్టు ఎడమ కాలువలో పూడుకుపోయిన మట్టిని తొలగించి పంట సాగుకు నీటిని అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూర్ మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన ఆతుకూరి సుప్రజ చెన్నూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన అబ్దుల్ సత్తార్ ఓవర్ బ్రిడ్జి సమీపంలోని పోచమ్మ చెరువు నుండి వచ్చే వరద కాలువకు సంబంధించి జరిగిన భూ ఆక్రమణలను తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సి.పి.ఎం. జిల్లా ప్రతినిధి బోడెంకి చందు జిల్లాలోని నెన్నెల మండలం కోనంపేట ఆదివాసి సాగు భూములలో జరిగే దౌర్జన్యాలు, దాడులను ఆపి పోడు సాగు చేసుకుంటున్న భూములు వారికి ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమారం మండలం మద్దికల్ గ్రామానికి చెందిన జయ్యారపు దుర్గ ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి జాబితాలో తన పేరు వచ్చిందని, ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండల కేంద్రంలోని సుందరయ్య కాలనీకి చెందిన లిక్కి శంకరయ్య తన కూతురుకు గిఫ్ట్ డీడ్ ద్వారా ఆస్తి ఇచ్చానని, ఇప్పుడు తనకు ఎలాంటి ఆధారం లేకుండా ఉన్నానని, తనకు అట్టి ఆస్తిని తిరిగి ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ లోని 37వ వార్డుకు చెందిన జె.కృష్ణారావు తమ వార్డు ప్రగతి నగర్ లో సి.సి. రహదారులు, మురుగు కాలువలు ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 47 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో వెట్టి చాకిరీ నిర్మూలనపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు రూపొందించిన "స్వేచ్ఛా రథం" వాహనాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా సహాయ కార్మిక శాఖ అధికారి క్రాంతి కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెట్టి చాకిరీ, బలవంతపు శ్రమ వంటి దురాచారాలను నిర్మూలించి కార్మికులకు న్యాయం జరిగేలా స్వేచ్ఛ రథం ద్వారా అవగాహన కల్పించడంతో పాటు బాధితులకు సహాయ సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో బాండెడ్ లేబర్ హెల్ప్ లైన్ నం.080-6943434 పై అందరికీ తెలిసే విధంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఇటుక బట్టీలు, ఆక్వాకల్చర్, భూగర్భ గనులు, క్వారీయింగ్, వ్యవసాయ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు అవగాహన కల్పించి వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలనకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయంలో అభ్యర్థుల కొరకు సదుపాయాల కల్పన

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 12: విద్యార్థులు, పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థుల కొరకు గ్రంథాలయంలో సదుపాయాలు కల్పించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించి, విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో మాట్లాడి, గ్రంథాలయంలో వారికి కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి, అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయంలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను గుర్తించి, మెరుగైన వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రంథాలయంలోని మరుగుదొడ్లకు నీటి సౌకర్యం కల్పించాలని, విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, గుర్తించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. నూతనంగా కొనుగోలు చేసిన పోటీ పరీక్షల పుస్తకాలను పరిశీలించి, వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, అధ్యయన సామగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా చదవాలని, నిరంతరం సాధన చేస్తూ పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని, కష్టపడి చదివి, మంచి ఫలితాలు సాధించి, తమ లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చామనపల్లిలో మహిళా సంఘాల నూతన భవనాలు ప్రారంభం

కరీంనగర్ రూరల్ మండలం అక్టోబర్ 12: చామనపల్లి గ్రామంలో ప్రగతి, ప్రతిభ మహిళా గ్రామైక్య సంఘాల నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌తో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన భవనాలు మహిళా సంఘాల సమావేశాలు, కార్యకలాపాల నిర్వహణకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జోగొండ ఐలయ్య, ఉపసర్పంచ్ శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ కనకయ్య, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు, పలువురు సర్పంచులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగాల కోసం ఎదురుచూడొద్దు

స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలి
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్‌రావు



జననినాదం,సిర్పూర్(యు), జైనూర్, అక్టోబర్ 12: యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్‌రావు, స్థానిక సర్పంచ్ కొడప ప్రకాశ్ అన్నారు. జైనూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాపార సంస్థను ఆదివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాపార రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయని, యువత వాటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. తమలోని నైపుణ్యాలను గుర్తించి, చిన్న వ్యాపారాలతో స్వయం ఉపాధి ప్రారంభించాలని సూచించారు. క్రమంగా వ్యాపారాన్ని విస్తరించుకుంటూ ఆర్థికంగా స్థిరపడవచ్చని తెలిపారు. స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతోపాటు ఇతరులకు ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందన్నారు. వ్యాపారంలో రాణించాలంటే పట్టుదల, కృషి, వినియోగదారుల నమ్మకాన్ని పొందడం ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సహకార సంఘం చైర్మన్ కొడప హనుమంతరావ్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అఫ్రోజ్, సీనియర్ నాయకుడు మెస్రం అంబాజీరావు, జిల్లా మైనార్టీ నాయకుడు రహీమ్, డాక్టర్ గోపీనాథ్, చాంద్‌భాయ్, ఆసిఫ్, మహిమూద్, ఫిరోజ్, వ్యాపార సంస్థ నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రామ్‌లీలా కార్యక్రమానికి ఎమ్మెల్యే వినోద్ రూ.1,00,116 విరాళం



జననినాదం మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 12:రానున్న దసరా పండుగ సందర్భంగా బెల్లంపల్లి సంబర్-1 గ్రౌండ్‌లో నిర్వహించనున్న రామ్‌లీలా కార్యక్రమానికి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యంలో రూ.1,00,116 చెక్కును హిందూ ఉత్సవ కమిటీకి అందజేశారురి. ప్రస్తుతం ఎమ్మెల్యే ఢిల్లీ పర్యటనలో ఉన్న నేపథ్యంలో, ఈరోజు బెల్లంపల్లి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ రాగంశెట్టి సతీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమరి సూరిబాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్‌లి చేతుల మీదుగా హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు కోడి రమేష్, నగేష్, బాల సంతోష్, నరేష్‌లకు చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో పి సి సి మెంబర్ చిలుముల శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మునిమంద రమేష్, కంకటి శ్రీనివాస్, బండి రాము, కొత్తపల్లి శ్యామ్, డిసిసి ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అష్టల్, పట్టణ ఉపాధ్యక్షుడు లెంకల శ్రీనివాస్, మత్తమరి శ్రీనివాస్, ఎండీ వజీయార్, ఎండి వాజిద్, నాగేందర్, అచ్చే సాయికిరణ్, రామిల్ల ప్రదీప్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో చీరల పంపిణీ

సాఫ్ట్ బాల్ జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థికి సన్మానం



జననినాదం మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 12: భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు పులగం తిరుపతి ఆధ్వర్యంలో తన స్వంత ఖర్చులతో 40 మంది మహిళలకి చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యాల ఏమాజీ ముఖ్య అతిథిగా హాజరై హే మాజీ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మహిళల సంక్షేమ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, మహిళల ఆత్మగౌరకోసం పనిచేస్తున్న ఏకైక ప్రభుత్వం ఈ దేశంలో బిజెపి ప్రభుత్వం అని అన్నారు.మహిళలు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపేందుకు నిరంతరంగా కృషి చేస్తున్నారని వారి నాయకత్వాన్ని మహిళలు బలపరచా లని కోరారు.ఈ సందర్భంగా తాండూరు మండలానికి చెందిన ఎండి బాబా షభానాల కూతురు సన అంజుమ్ బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతుంది.ఆల్ ఇండియా స్థాయిలో సాఫ్ట్ బాల్ పోటీలకి ఎంపికైన సందర్భంగా విద్యార్థినికి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చిలుముల శ్రీకృష్ణదేవరాయలు,జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధం మల్లేష్ ,యాంగర్ తుకారాం,మండల ప్రధాన కార్యదర్శి వుట్ట కుమార్,మండల కార్యదర్శి గాదే రాజేశం, ఆవుల చందు న్యాయవాదులు శ్యామరావు, దుర్గం రమేష్, నటీశ్వర్, సోషల్ మీడియా కన్వీనర్ కామెరా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కమిషనరేట్‌లో పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల నిర్వహణ



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 12: అక్టోబర్ 21 నుంచి 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు జరుగ ఉన్నాయనిపోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా వ్యాసరచన,షార్ట్ ఫిల్మ్,ఫోటోగ్రఫీ పోటీలు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.దేశ శాంతిభద్రతలు, ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసుల విధులు, ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రజల రక్షణలో పోలీసుల సేవలు, పోలీసుల ప్రతిభ, త్యాగాలను ప్రజలకు వివరించనున్నారు. వ్యాసరచన పోటీలుపోలీస్ సిబ్బందికి రెండు కేటగిరీల్లో వ్యానరచన పోటీలు నిర్వహించనున్నారు.కేటగిరీ--1: కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ స్థాయి వరకు. పోలీసుల నుండి ప్రజలు ఎలాంటి సహాయ సహకారాలు కోరుకుంటున్నారు అనే వ్యాసం రాయాలని అన్నారు. సోషల్ మీడియా పైన పోలీసులు ప్రజలు జాగ్రత్త పడడశీ పట్ల తెలియజేయాలి అన్నారు.కేటగిరీ--2: ఎస్ఐ పై స్థాయి అధికారులకు పోలీసులు ప్రజల నుండి ఇలా మర్యాదపూర్వకంగా మెలగాలి. కేంద్ర స్థాయి నుండి గ్రామ వార్డు స్థాయి వరకు పోలీసులు ప్రజలను ఎలా బలోపేతం చేయడం పైన సుమారు ఐదు వందల పదాల వరకు రాయాలన్నారు. ఈ పోటీలను తెలుగు,ఇంగ్లిష్, ఉర్దూ భాషల్లో నిర్వహించనున్నారు. వ్యాసం 500 పదాలకు మించకూడదు. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి అవార్డులు అందజేయడంతో పాటు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తా మన్నారు. పోలీస్ అమరవీరుల స్మరణార్థం రక్తదాన శిబిరాలు,సైకిల్ ర్యాలీలు నిర్వహించనున్నారు. సైకిల్ ర్యాలీల్లో యువత, విద్యార్థులను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేయనున్నారు. అమరవీరుల కుటుంబాల పరామర్శ.పోలీస్ అధికారులు అమరవీరుల కుటుంబాల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారిని పరామర్శించి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నారు. అమరవీరుల విగ్రహాలు లేదా ఫొటోలు ఉన్న ప్రాంతాల్లో ఇన్‌స్పెక్టర్ స్థాయి లేదా అంతకంటే పై స్థాయి అధికారులు గ్రామ పెద్దలు,యువత, విద్యార్థుల సమక్షంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించ లన్నారు షార్ట్ ఫిల్మ్, ఫోటోగ్రఫీ పోటీలు.
పోలీస్ అమరవీరుల త్యాగాలు,పోలీసుల విధులు,ప్రతిభ, ప్రజల రక్షణ వంటి అంశాలపై యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు షార్ట్ ఫిల్మ్,ఫోటోగ్రఫీ పోటీల్లో పాల్గొనాలని కమిషనర్ కోరారు.
పాల్గొనేవారు 3 ఫోటోలు 3 నిమిషాలకు మించని షార్ట్ ఫిల్మ్ రూపొందించి సమర్పించాలి. ఫోటోలు 10ఐ8 అంగుళాల పరిమాణంలో ఉండాలి.షార్ట్ ఫిల్మ్‌ను పెన్‌డ్రైవ్‌లో పూర్తి వివరాలతో అందజేయాలి. కమిషనరేట్ స్థాయిలో ఎంపికైన మూడు ఉత్తమ షార్ట్ ఫిల్మ్,ఫోటోలను రాష్ట్రస్థాయి పోటీల కోసం డీజీపీ కార్యాలయం, హైదరాబాద్‌కు పంపిస్తామన్నారు ఫోటోలు,షార్ట్ ఫిల్మ్‌లను అక్టోబర్ 23వ తేదీ సాయంత్రంలోగా స్పెషల్ బ్రాంచ్ ఎన్ ఐ బి కార్యాలయంలో అందజేయాలి. **అవగాహన కార్యక్రమాలు:**అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు ప్రజా ప్రదేశాల్లో పోలీస్ కళాబృందం ద్వారా పోలీస్ అమరవీరుల త్యాగాలను తెలియజేసే పాటలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ప్రధాన కూడళ్లలో పోలీస్ అమరవీరుల బ్యానర్లను ఏర్పాటు చేయనున్నారు.అక్టోబర్ 21న స్మృతి పరేడ్అక్టోబర్ 21న పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా స్మృతి పరేడ్పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి. అమరవీరులకు నివాళులు అర్పించనున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

ప్రజల గుండెల నిండుగా పదేండ్ల పండుగ

– బీఆర్ఎస్ నాయకులు,



పెద్దపల్లి 12: యువత శారీరక దృఢత్వాన్ని అలవర్చుకుని క్రీడలతో పాటు కెరీర్‌లోనూ ఉన్నత స్థాయికి ఎదగాలని బీఆర్ఎస్ నాయకురాలు, బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉష పిలుపునిచ్చా రు. జిల్లా ఆవిర్భవించి 10 సంవత్సరాలు విజయవంతంగా పూర్తయిన సందర్భంగా పెద్దపల్లి ప్రజల గుండెల నిండుగా పదేండ్ల పండుగ వాతావరణం నెలకొందని, ఈ సందర్భంగా పట్టణంలో నిర్వహించిన 5కే రన్ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ఉద్యమ నేత సత్యనారాయణ రెడ్డితో కలిసి ఆమె ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో ప్రజలకు నిరంతరం సేవలందించాలన్నా, జీవితంలో సాధించాలన్నా శారీరక దారుఢ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. గత ఎన్నికల ప్రచార ఒత్తిడి వల్ల తీవ్ర అనారోగ్య సమస్యలు, నొప్పులు రావడంతో రెండు నెలల పాటు బెడ్‌రెస్ట్ తీసుకోవాల్సి వచ్చిందని,ఆ అనుభవంతోనే యువతలో ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై చైతన్యం తేవడానికి ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో ని దాదాపు 54 గ్రామాల్లో యువతతో కలిసి మార్నింగ్ వాక్, రన్నింగ్ కార్యక్రమాలు చేపట్టామని, ఆ సంకల్పంతోనే నేడు విజయవంతంగా 5 కిలోమీటర్ల పరుగును పూర్తి చేశామన్నారు. పెద్దపల్లి జిల్లా ఏర్పడి నేటికి పదేండ్లు పూర్తయిన శుభవేళ జిల్లా సాధించిన ప్రగతిని గుర్తుచేస్తూ,ఈ పదేండ్ల కాలంలో మాతా-శిశు సంరక్షణ ఆసుపత్రి, సమీకృత కలెక్టరేట్, మినీ ట్యాంక్ బండ్, గ్రామాల్లో అంతర్గత రహదారులు, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కాళేశ్వరం ప్రాజెక్టు లాంటి అద్భుతమైన మౌలిక వసతులు అభివృద్ధి చెందాయని,ధూళికట్ట బౌద్ధ స్తూపం, సబితం జలపాతం, రామగుండం,కాల్వ శ్రీరాంపూర్ వంటి ప్రకృతి రమణీయమైన పర్యాటక ప్రాంతాలు జిల్లా సొంతమని హర్షం వ్యక్తం చేశారు.స్థానిక యువతకు అత్యుత్తమ ప్రతిభ ఉందని,గతంలో నిర్వహించిన డేటా సైన్స్ శిక్షణ ద్వారా దాదాపు 120 మంది ప్రముఖ ఎంఎన్‌సీల లో లక్షల వార్షిక ప్యాకేజీల తో ఉద్యోగాలు సాధించడ మే ఇందుకు నిదర్శనమన్నా రు. రాబోయే రోజుల్లో పెద్దపల్లిలో ఐటీ టవర్,టి-హబ్, మహిళల కోసం ప్రత్యేక ఉపాధి కల్పన పరిశ్రమలతోపాటు క్రీడాకా రుల కోసం స్పోర్ట్స్ కాంప్లెక్స్, సుల్తానాబాద్ మినీ స్టేడియం ఆధునీకరణ వంటి సదుపాయాలు యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీనియర్ ఉద్యమ నాయకులు సత్యనారాయ ణ రెడ్డి,బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్,నాయకులు పాదాల సతీష్,అడ్వకేట్ శ్రీధర్,ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ ప్రతినిధులు రాహుల్, హనీలతో పాటు పెద్ద సంఖ్యలో యువతీ యువకులు,ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఎంపీ వంశీకృష్ణ నిరాధార ఆరోపణలు

– బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం



పెద్దపల్లి 12: కేంద్ర ఎన్నికల సంఘంపై, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ గడ్డం వంశీకృష్ణ చేస్తున్న నిరాధార వ్యాఖ్యలు ప్రజాస్వామ్య వ్యవస్థలను తీవ్రంగా కించపరిచేలా ఉన్నాయని బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి క్యాంపు కార్యాలయంలో బీజేపీ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో పల్లె సదానంద మాట్లాడుతూ మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల ఓటమి భయంతో నే కాంగ్రెస్ నేతలు ఈవీఎం లు, రాజ్యాంగ సంస్థలపై బురదజల్లుతున్నారని ధ్వజమెత్తారు. ఢిల్లీ వేదికగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడు తున్న 13 కోట్ల ఓట్ల చోరీ ఆరోపణలకు ఒక్క ఆధారమైనా చూపించగల రా అంటూ సూటిగా ప్రశ్నించారు. పెద్దపల్లి ఎంపీగా గెలిచి 16 నెలలు గడిచినా నియోజకవర్గానికి నయాపైసా తీసుకురాలేద ని, రామగుండం ఎరువుల కర్మాగారం, ఎన్టీపీసీ, రైల్వే లైన్ డబ్లింగ్, నేషనల్ హైవే 363 వంటి అభివృద్ధి పనులన్నీ మోదీ ప్రభుత్వ నిధులతోనే సాధ్యమయ్యా యని స్పష్టం చేస్తూ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమాని సవాల్ విసిరారు.రాముడిని కల్పిత పాత్రగా కోర్టులో అఫిడవిట్ ఇచ్చిన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు రాముడి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని,కాకా కుటుంబం పేరు చెప్పుకుని గెలిచిన వంశీకృష్ణ సింగరేణి కార్మికులకు ఇండ్ల పట్టాల హామీని ఎందుకు నెరవేర్చలేకపోయారో సమాధానం చెప్పాలన్నారు. స్థానిక సమస్యలను గాలికొదిలేసి ఢిల్లీలో రాహుల్ గాంధీ మెప్పు, ఫోటోల కోసమే సమయం వెచ్చిస్తున్న ఎంపీ వెంటనే ఎన్నికల సంఘానికి, సీఈసీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మోర మనోహర్, పెండ్యాల కుమార్, సంపత్ చారి, కోల సుధాకర్, ముస్తాల సంతోష్, బండ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

పంటకు కరెంటు, నీళ్లు వెంటనే అందించాలి...

సాగు నీరందక ఎండిపోతున్న పంటలు



హుజూరాబాద్, అక్టోబర్ 12: ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడతాయని నిపుణులు ముందస్తుగా హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ బండ శ్రీనివాస్, రాజపల్లి సర్పంచ్ కటుకూరి మల్లా రెడ్డి, కౌన్సిలర్ వర్ధినేని రవీందర్ రావు అన్నారు. వర్షాభావంతో సాగు చేసిన పంటలు చేతికందే సమయంలో ఎండిపోతున్నాయని, ఎల్ఎండి కింద ఆయకట్టుకు నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటిని లిఫ్ట్ చేయాల్సిన ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎక్కడ మంచి పేరు వస్తుందో అనే భయంతో రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఒక తడి కోసం నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు. అలాగే 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో రెప్పపాటు విద్యుత్ సరఫరా అంతరాయం వాటిల్లని సంగతి గుర్తుచేశారు. ప్రజావాణి లో దరఖాస్తు చేసిన వారిలో మామిడిపల్లి సాయి, బెదరకోట రవీందర్, బత్తుల సమ్మయ్య, పోతుల సంజీవ్, బెదరకోట శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

అదరగొట్టిన గిరిజన క్రీడా పాఠశాల
ఆసిఫాబాద్ విద్యార్థినీలు

అథ్లెటిక్స్‌లో ఆసిఫాబాద్ అమ్మాయిల జోరు

12 పతకాలతో ఓవరాల్ ఛాంపియన్.. కోచ్ విద్యాసాగర్ కృషికి గుర్తింపు



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12: రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా క్రీడాకారిణులు అదరగొట్టారు. ఈ నెల 11న జిల్లా కేంద్రంలో జరిగిన 12వ రాష్ట్రస్థాయి పోటీల్లో నాలుగు బంగారు, రెండు వెండి, ఆరు కాంస్య పతకాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారు. ములుగు జిల్లా రెండో స్థానాన్ని దక్కించుకుంది.ఈ విజయానికి అథ్లెటిక్స్ కోచ్ విద్యాసాగర్ కృషి ప్రధాన కారణంగా నిలిచింది. క్రీడాకారిణులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతోపాటు, రాష్ట్రస్థాయి పోటీలు ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మరోవైపు గిరిజన క్రీడా పాఠశాల మైదానం సిద్ధం చేయడం, ట్రాక్ మార్కింగ్, జావెలిన్, లాంగ్‌జంప్ పిట్స్ తయారీ వసులను నమర్థంగా నిర్వహించారు.ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించిన విద్యార్థినులను జిల్లా కలెక్టర్ కె.హరిత, ఐటీడీఏ పీఓ మంద మకరంద్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ, ఏసీఎంఓ ఉద్ధవ్, డీఎస్‌వో షేకు, జీసీడీవో శకుంతల, ప్రధానోపాధ్యాయుడు లింబారావు, వ్యాయామ ఉపాధ్యాయుడు మీనా రెడ్డి, ఎస్సీఆర్టీ రవీందర్, హెచ్‌డబ్ల్యూవో విజయలక్ష్మి, హ్యాండ్‌బాల్ కోచ్ అరవింద్, ఖోఖో కోచ్ తిరుమల్, పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట్నాక విజయ్, ప్రధాన కార్యదర్శి గుండం లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లా క్రీడాకారిణులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడా పాఠశాలకు అసోసియేషన్ తరపున ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని తెలిపారు.

ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీల్లో బయటపడిన గంజాయి దందా



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12: గంజాయి అక్రమ కొనుగోలు, విక్రయాలపై ఆసిఫాబాద్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. నలుగురు నిందితులను అరెస్ట్ చేసి 150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు ఎస్ఐ ఎం.బోజ్జిరావు ఆధ్వర్యంలో 11న ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించగా గాజుల అజయ్, నాగపురి విష్ణు అనే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 100 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఇస్గాం గ్రామానికి చెందిన సుజీత్ మండల్ వద్ద కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.అనంతరం గుండి ఫ్లైఓవర్ వద్ద తనిఖీలు చేయగా మాచర్ల అశోక్, బోయిరె వినేష్ లను అదుపులోకి తీసుకున్నారు. అశోక్ వద్ద నుంచి 50 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మొత్తం రూ.7,500 విలువైన మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకుని నలుగురిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సైఓ ఎన్.రవి తెలిపారు.మత్తు పదార్థాల అక్రమ రవాణాపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

తాండూర్ అటవీ ప్రాంతంలో చిరుతపులి దాడి.. ఆవు మృతి

గోలేటి గ్రామానికి చెందిన రైతుకు నష్టం.. పాదముద్రల ఆధారంగా చిరుత దాడిగా నిర్ధారించిన అటవీ అధికారులు



తాండూర్,12:తాండూర్ పరిధిలోని అటవీ ప్రాంతంలో చిరుతపులి దాడి చేయడంతో ఓ ఆవు మృతి చెందింది. గోలేటి గ్రామానికి చెందిన జరుపుల సుంగు నాయక్‌కు చెందిన ఆవు చిరుతపులి దాడిలో మృతి చెందడంతో రైతు ఆందోళనకు గురయ్యాడు.వివరాల్లోకి వెళితే గోలేటి గ్రామంలోని పశువుల మందతో కలిసి సుంగు నాయక్‌కు చెందిన ఆవు ఎప్పటిలాగే శనివారం ఉదయం మేత కోసం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతానికి వెళ్లింది. సాయంత్రం మిగతా పశువులన్నీ తిరిగి ఇంటికి చేరుకున్నప్పటికీ, సదరు ఆవు మాత్రం తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన రైతు ఆదివారం ఉదయం అటవీ పరిసర ప్రాంతాల్లో గాలించగా, సమీపంలోని పొదల్లో ఆవు మృతదేహం కనిపించింది.ఆవు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గౌరీశంకర్, బీట్ ఆఫీసర్ రాజ్యలక్ష్మి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అక్కడ లభించిన వన్యమృగం పాదముద్రలను పరిశీలించిన అనంతరం చిరుతపులి దాడి కారణంగానే ఆవు మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ ఘటనలో నష్టపోయిన రైతుకు నష్టపరిహారం అందించేందుకు అటవీ శాఖ అధికారులు ఉన్నతాధికారులకు సిఫార్సు చేసినట్లు తెలిపారు. అటవీ ప్రాంతానికి సమీపంలో పశువులను మేపే రైతులు అప్రమత్తంగా ఉండాలని ఈ ఘటన సూచిస్తోంది.

ప్రాణాపాయ స్థితిలో బాలుడు

పేగు వ్యాధితో నీలోఫర్‌లో చికిత్స ఆదుకోవాలని తల్లిదండ్రుల వేడుకోలు



జననినాదం,తిర్యాణి 12: ఆడుతూ.. పాడుతూ.. చదువుకోవాల్సిన వయసులో ప్రాణాలతో పోరాడుతున్నాడు ఆ బాలుడు. పేగు వ్యాధి ఆ చిన్నారి జీవితాన్ని కుదిపేస్తుండగా.. హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబానికి చెందిన తమ కుమారుడిని కాపాడుకునేందుకు ఆ తల్లిదండ్రులు దాతల సాయం కోసం దీనంగా ఎదురుచూస్తున్నారు.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం గుండాల గ్రామానికి చెందిన ఆత్రం నర్సింగ్‌రావు, జ్యోతి దంపతుల కుమారుడు ఆత్రం శేఖర్ (12) తిర్యాణి ఆశ్రమ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. పేగు వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్న బాలుడికి హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. కళ్లముందే కుమారుడు ప్రాణాలతో పోరాడుతుండటాన్ని చూసి తల్లిదండ్రులు తల్లడిల్లుతున్నారు. తమ బిడ్డకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చిన్న సాయమే.. ఆ చిన్నారి ప్రాణానికి కొండంత అండ..!దాతలు మానవత్వంతో స్పందించి తమకు తోచినంత ఆర్థిక సాయం అందించాలని తల్లిదండ్రులు చేతులు జోడించి వేడుకుంటున్నారు. ప్రతి ఒక్కరూ తమవంతు సాయం అందిస్తే కుమారుడి చికిత్సకు తోడ్పడినవారవుతారని కోరుతున్నారు.

సాయం చేయదలచిన వారు ఫోన్‌పే నంబరు: 6281381665కు ఆర్థిక సహాయం పంపాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికల్లో ద్వితీయ స్థానం సాధించిన ఇంజనీర్ కోల అన్నారెడ్డి ఘన సన్మానం



కరీంనగర్ అక్టోబర్ 12: కరీంనగర్ జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యవర్గానికి జరిగిన ఎన్నికల్లో శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి 1,961 ఓట్లు సాధించి, మొత్తం 17 మంది అభ్యర్థుల్లో రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సాధించిన విజయాన్ని పురస్కరించుకొని, శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో పాఠశాల ప్రబంధకారిణి తరపున ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల సత్యనారాయణ, గట్టు శ్రీనివాస్, ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, చింతల కిషన్, బొర్ల శ్రీనివాస్, కొత్తూరి ముకుందశీ, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్ రావు, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, ఆచార్యులు మాతాజీలు పాల్గొని ఇంజనీర్ కోల అన్నారెడ్డి అభినందనలు తెలియజేశారు. శిశుమందిర్ డెవలప్మెంట్ కమిటీ కార్యదర్శిగా పాఠశాలను అభివృద్ధి చేసి, సమాజ సేవ పట్ల ఆయనకున్న నిబద్ధత, సేవాభావం మరింతగా విస్తరించాలని, భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలందిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల ప్రధానచర్యులు మోర రణధీర్ ఆకాంక్షించారు.

వైరా లో అంతర్రాష్ట్ర సెపక్ తక్రా (లెగ్ వాలీబాల్) ఛాంపియన్ షిప్ 2026 -- 27 ప్రారంభం

- న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో అట్టహాసంగా ప్రారంభ కార్యక్రమం

- 12వ సీనియర్ అంతర్రాష్ట్ర సెపక్ తక్రా (లెగ్ వాలీబాల్) ఛాంపియన్ షిప్ పోటీలు



ఖమ్మం /వైరా అక్టోబర్ 12: వైరా లో అంతర్రాష్ట్ర సెపక్ తక్రా(లెగ్ వాలీబాల్)ఛాంపియన్ షిప్ 2026- 27 పోటీలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో 12వ సీనియర్ అంతర్రాష్ట్ర సెపక్ తక్రా (లెగ్ వాలీబాల్) ఛాంపియన్ షిప్ క్రీడలను ఖమ్మం జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, న్యూ లిటిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ డాక్టర్ పి భూమేశ్వరరావు, సెపక్ తక్రా క్రీడల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిదులుగా హాజరైన సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, డి. సి. సి. ప్రెసిడెంట్ నూతి సత్యనారాయణ లతో పాటు వైరా ఏసిపి యస్. సారంగపాణి, మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, తెలంగాణ సెపక్ తక్రా అసోసియేషన్ ప్రెసిడెంట్ పెరిక సురేష్ లు న్యూ లిటిల్ ఫ్లవర్ 11-టి బెటాలియన్ ఎన్ సి సి క్యాడెట్లు, ఉమ్మడి 10 జిల్లాల పురుషులు, మహిళా క్రీడాకారుల మార్చ్ ఫాస్ట్ తో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ముఖ్యఅతిథి సుడా చైర్మన్ శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సెపక్ తక్రా తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పెరిక సురేష్ లు పతాక ఆవిష్కరణ చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు, గౌరవ అతిథులు, ప్రత్యేక ఆహ్వానితులు మాట్లాడుతూ సెపక్ తక్రా (లెగ్ వాలీబాల్) అంతర్రాష్ట్ర ఛాంపియన్ షిప్ పోటీలకు వైరాలోని న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల వేదిక అవడం వైరాకు లభించిన గౌరవమని, ఇలాంటి క్రీడలకు ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులు అభినందనీయులని, అందుకు తగ్గట్టుగా ప్రతి క్రీడాకారుడు గెలుపే లక్ష్యంగా ప్రయత్నించి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి గుర్తింపు, గౌరవాన్ని తీసుకొని రావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి, అంతరాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 29 నుండి నవంబర్ 3 వరకు మధ్యప్రదేశ్ గ్వాలియర్ లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని సూచించారు. భవిష్యత్తులో ఒలంపిక్స్ లో పాల్గొని స్వర్ణపతకాన్ని సాధించి భారత దేశ కీర్తి ప్రతిష్టలను దశదిశల వ్యాపించేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఌణ, మమత మెడికల్ కాలేజ్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కే శివరామకృష్ణ, వైరా ఎస్సై పుష్పాల రామారావు, న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల డైరెక్టర్ లగడపాటి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు కోర్టులో ఘనంగా ముద్దపప్పు బతుకమ్మ వేడుకలు...

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ సంబరాలు

న్యాయవాదుల ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెంఅక్టోబర్,12: మణుగూరు కోర్టు ప్రాంగణంలో సోమవారం ముద్దపప్పు బతుకమ్మ వేడుకలను న్యాయవాదుల ప్రెసిడెంట్ గురు కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను న్యాయవాదులు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రెసిడెంట్ గురు కృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణలో అత్యంత విశిష్టమైన పండుగల్లో బతుకమ్మ పండుగ ఒకటని అన్నారు. దసరా పండుగ సమీపిస్తోందంటే తెలంగాణ ఆడపడుచుల్లో ఎంతో ఆనందం నెలకొంటుందని పేర్కొన్నారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే తొమ్మిది రోజుల బతుకమ్మ సంబరాలు ప్రతి ఒక్కరిలో ఉత్సాహాన్ని నింపుతాయని తెలిపారు.వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, చిన్నా పెద్దా తేడా లేకుండా మహిళలు, పిల్లలు కలిసి పాటలు పాడుతూ బతుకమ్మ ఆడటం తెలంగాణ ప్రత్యేకత అని అన్నారు. ప్రకృతిని పూజిస్తూ, పూలను ఆరాధిస్తూ, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రజల ఐక్యతకు, ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పండుగలను సంతోషంగా జరుపుకుంటూ మన సంస్కృతిని కాపాడుకోవాలని గురు కృష్ణ ఆకాంక్షించారు. కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేడుకలు పండుగ శోభను సంతరించుకున్నాయి.

ఎల్ నీనో వల్ల తలెత్తే ప్రతికూల పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలి



జయశంకర్ భూపాలపల్లి.అక్టోబర్ 12: ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే ప్రతికూల వాతావరణ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు.
ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల ఏర్పడే వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయ రంగంపై పడే ప్రభావం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు సోమవారం ఢిల్లీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రపంచ వాతావరణ సంస్థ నివేదికల ప్రకారం ఎల్‌నినో ప్రభావం డిసెంబర్ నాటికి గరిష్ఠ స్థాయికి చేరుకుని, 2027 వరకు కొనసాగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రిజర్వాయర్లు, ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా, ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని, తాగునీటి అవసరాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. నీటి లభ్యతను అంచనా వేయకుండా రైతులు పంటలు సాగుచేసి నష్టపోవద్దని, వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ తక్కువ నీటితో, తక్కువ వ్యవధిలో దిగుబడినిచ్చే ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ రంగంలో ముందస్తు కార్యాచరణ రూపొందించి, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంపై రైతులకు ముందస్తుగా అవగాహన కల్పించడం వల్ల రాష్ట్రంలో సుమారు 15 లక్షల ఎకరాల మేర వరి సాగు తగ్గిందని తెలిపారు. రానున్న రబీ సీజన్‌లో వరికి ప్రత్యామ్నాయంగా పప్పుదినుసులు, నూనెగింజలు, తక్కువ కాలపరిమితి కలిగిన పంటలను సాగు చేసేందుకు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. రైతులకు విద్యుత్ సరఫరా, భూగర్భ జలాల లభ్యత, సాగునీటి వనరుల వాస్తవ పరిస్థితులను వివరించి, అందుబాటులో ఉన్న వనరులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకునేలా అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. పంటల ఎంపికలో రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.హైదరాబాద్ దా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, వాతావరణ శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఉద్యాన విశ్వవిద్యాలయం, పశుసంవర్ధక శాఖల అధికారులు ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఆయా శాఖల ద్వారా చేపట్టనున్న చర్యలను వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ కు కొంపల్లి రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎల్‌నినో వల్ల ఏర్పడే వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వరికి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, ఉద్యాన పంటలు, నూనెగింజలు తదితర పంటలను సాగు చేయాలని సూచించారు.వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా వ్యవసాయ పెట్టుబడులపై నష్టాలను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, ప్రత్యామ్నాయ పంటల వివరాలను వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు నిరంతరం అందించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ, అధికారి బాబూరావు, ఉద్యానవన శాఖ అధికారి తిరుపతి, విద్యుత్ శాఖ ఎస్ఈ సదానందం, సీపీఓ కృష్ణ, వ్యవసాయ శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.



కాత్యాయిని దేవి అలంకరణలో వాసవి మాతనగర్ కర్నూల్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిది అక్టోబర్ 12:
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న 56వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం వాసవి కన్యకా పరమేశ్వరి మాత కాత్యాయిని దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. సోమవారం రెండవ రోజు అభిషేక పూజా కార్యక్రమాలతో పాటు గణపతి నుబ్రహ్మణ్యం దుర్గ నరస్వతి లక్ష్మీ హోమాలతో పాటు మహనీరాజనం అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బిల్లా కంటి హరిబాబు దేవాలయ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలకు ఆలయ ప్రధాన అర్చకులు జోషి పాండురంగ శర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ ఆవరణలో అన్నప్రసాద వితరణను చేపట్టారు సాయంకాలం పుష్పార్చన హారతి పల్లకి సేవతో పాటు ఆలయ ఆవరణలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణం భక్తులను ఆకట్టుకుంది

గోదావరి పుష్కర పనుల్లో వేగం పెంచాలి...

భక్తులకు సౌకర్యాలు కల్పించాలి.
ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజా రామయ్యార్



జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 12:గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు.గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, అభివృద్ధి పనుల పురోగతిపై సోమవారం హైదరాబాద్ నుంచి దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు తో కలిసి గోదావరి పరివాహక ప్రాంతాల జిల్లా కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పనుల పురోగతి సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడీఓసీ నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. పుష్కర ఘాట్ల నిర్మాణం, రవాణా సౌకర్యాలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం జిల్లా అధికారుల నుంచి జిల్లాలో చేపడుతున్న పుష్కరాల పనుల ప్రస్తుత పురోగతి, ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను సమీక్షించి, పనులను వేగవంతం చేసేందుకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.మాట్లాడుతూ పనులను నిర్దేశించిన సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో దేవాదాయ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పీఆర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో 168 గంజాయి చాక్లెట్లు స్వాధీనం.. ఒకరి అరెస్ట్



కరీంనగర్ అక్టోబర్ 12: నగరంలోని టవర్ సర్కిల్ లేబర్ అడ్డా వద్ద గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి, లింగంపల్లి నరేష్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 908 గ్రాముల బరువున్న 168 గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి కరీంనగర్ అర్బన్ ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. డిప్యూటీ కమిషనర్ రవికుమార్, జిల్లా ఎక్సైజ్ అధికారి సంతోష్ ఆదేశాల మేరకు డీటీఎఫ్ కరీంనగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. దుర్గాభవాని ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. గంజాయి విక్రయించడం, సరఫరా చేయడం, కలిగి ఉండటం చట్టరీత్యా నేరమని, మాదకద్రవ్యాల కార్యకలాపాలకు సహకరించిన వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు. గంజాయికి సంబంధించిన సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని కోరారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ పి. రవికుమార్, కానిస్టేబుళ్లు జి. రాజు, బి. రాజేందర్, జె. సతీష్, అక్షర, డ్రైవర్ ఎస్. గోపి పాల్గొన్నారు.

ప్రజావాణికి 19 దరఖాస్తులుపెండింగ్‌లో పెట్టకుండా

సమస్యలను త్వరగా పరిష్కరించాలి: కమిషనర్ ప్రఫుల్ దేశాయ్



కరీంనగర్ అక్టోబర్ 12: నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ప్రజల నుంచి 19 దరఖాస్తులను స్వీకరించారు. వీటిలో టౌన్ ప్లానింగ్‌కు 7, ఇంజనీరింగ్‌కు 6, రెవెన్యూకు 3, శానిటేషన్‌కు 2, ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగానికి ఒక దరఖాస్తు వచ్చాయి. ట్యాక్స్ రివిజన్, ప్రాపర్టీ అసెస్‌మెంట్, ఆక్రమణల తొలగింపు, అక్రమ నిర్మాణాలు, అభివృద్ధి పనులకు సంబంధించిన సమస్యలపై ప్రజలు వినతులు సమర్పించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పెండింగ్‌లో పెట్టకుండా త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆయాజ్, అసిస్టెంట్ కమిషనర్ రాజమనోహర్, ఇన్‌చార్జి ఈఈ లచ్చిరెడ్డి, డీసీపీ వేణుమాధవ్, వెటర్నరీ అధికారి దుర్గాప్రసాద్ రెడ్డి, సెక్షన్ సూపరింటెండెంట్లు విజయలక్ష్మి, షాహిదా పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

పూల పండగకు సింగరేణి సన్నద్ధం... ఇల్లందులో బతుకమ్మ సంబరాలకు జిఎం కార్యాచరణ...!


వేడుకలను వైభవంగా నిర్వహించాలి.. అధికారులకు ఏరియా జీఎం వి. కృష్ణయ్య సూచన
అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12:సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఇల్లందు ఏరియాలో బతుకమ్మ వేడుకలను సంప్రదాయబద్ధంగా, ఘనంగా నిర్వహించాలని ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య అధికారులకు సూచించారు. ఈ మేరకు జీఎం కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో బతుకమ్మ వేడుకలకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఆయన అధికారులతో చర్చించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల భాగస్వామ్యంతో వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జీఎం సూచించారు. వివిధ ఏరియాల నుంచి బతుకమ్మలను తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు, సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే స్టాళ్లు, ఇతర కార్యక్రమాలకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు.
బతుకమ్మ నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వేడుకల్లో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొనేలా అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వి. కృష్ణయ్య పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎస్‌వోటు జీఎం జాకీర్ హుస్సేన్, ఏఎస్ఓ రామదాసు, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, డీజీఎం (ఏరియా వర్క్‌షాప్) నాగరాజు నాయక్, డీజీఎం (ఫైనాన్స్) నాగలక్ష్మి, డీవైసీఎంవో శారదాదేవి, జేకే-5 ఓసీ మేనేజర్ పులి పూర్ణచంద రావు, రామమూర్తి, శివ వీర కుమార్, అంజిరెడ్డి, జి. సుధాకర్, సివిల్ విభాగానికి చెందిన వినయ్ సాగర్, నరసింహారావు, చైతన్య తదితర అధికారులు పాల్గొన్నారు.

నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి

- రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి
- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ జి.



ములుగు ప్రతినిధి12: ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కానందున రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ జి. తెలిపారు. సాగునీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంచుకొని, నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని సూచించారు.సోమవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల రైతు వేదికల్లో పాల్గొన్న సంబంధిత శాఖల అధికారులు, రైతులకు ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం లోటు, సాగునీటి లభ్యత, ఆరుతడి పంటల సాగుపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రబీ సీజన్‌లో ఎట్టి పరిస్థితుల్లో రైతులు వరి సాగు చేయవద్దని, బిందు సేద్యంతో పామ్ తోటలు, కూరగాయలు వంటి స్వల్పకాలిక పంటలను సాగు చేయవచ్చని తెలిపారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, బోర్‌వెల్స్ రీచార్జ్ తదితర పనులను చేపట్టి జలవనరులను కాపాడుకోవాలన్నారు.రాష్ట్రంలో అధిక మండలాల్లో వర్షపాతం తక్కువగా ఉందని, ప్రభుత్వం త్వరలోనే కరువు మండలాలను ప్రకటిస్తుందని తెలిపారు. వచ్చే వర్షాకాలం నాటికి తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా నీటిని పొదుపుగా వాడాలని, వ్యవసాయానికి విద్యుత్ సరఫరాపై నిరైన ప్రణాళికతో



ముందుకెళ్లాలని, భూగర్భ జల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు గ్రౌండ్ లెవెల్ నివేదికలను అందజేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపడుతుందన్నారు.ఈ కార్యక్రమాన్ని ములుగు జిల్లాలోని 22 రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా పలు శాఖల అధికారులు, గ్రామస్తులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌ను తిలకించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు హాజరయ్యారు.వీసీ అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలను అనుసరించి రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని, ఎల్‌నినో వంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తామని తెలిపారు. ఆరుతడి పంటల సాగుపై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కలిగేందుకు అన్ని మాధ్యమాల ద్వారా, కళాజాత బృందాలతో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రైతులు నష్టపోకుండా ముందస్తుగా అప్రమత్తం చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు కృషి చేస్తారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ వర్షాభావ పరిస్థితులు, నీటి వినియోగం, ఆరుతడి పంటల సాగుపై క్షేత్రస్థాయిలో రైతులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, డీఆర్డీఓ రవీందర్, డీసీఎస్ఓ ఫైజల్ హుస్సేన్, డీఎండీసీఎస్ఓ కృష్ణ వేణి, డీఎంహెచ్ఓ గోపాలరావు, సీపీఓ జవహర్, డీపీఆర్ఓ రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని 27 గొర్రెలు మృతి

బాధిత గొర్రెల కాపరిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య
తగిన నష్టపరిహారం అందేలా అధికారులతో మాట్లాడతానని హామీ



బత్తుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

జననినాదం,తాండూర్,12: మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం రేచినికి చెందిన మురికి బీరయ్యకు చెందిన 27 గొర్రెలు లారీ ఢీకొనడంతో మృతి చెందాయి. తక్కళ్లపల్లి వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గొర్రెల మృతితో బీరయ్యకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లింది.ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. బాధితుడు మురికి బీరయ్యను పరామర్శించి, అతనికి జరిగిన నష్టంపై ఆరా తీశారు. గొర్రెల మృతితో నష్టపోయిన బీరయ్యకు తగిన నష్టపరిహారం అందేలా సంబంధిత అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ తాండూర్ మండల అధ్యక్షుడు దత్తుమూర్తి, మాజీ ఎంపీటీసీ మొగిలి శంకర్,బెల్లంపల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.




జయశంకర్ భూపాలపల్లి.అక్టోబర్ 12:ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.
సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 67 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో ఆశతో ప్రజావాణిని ఆశ్రయిస్తున్నందున, వారి అర్జీల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి అర్జీని వెంటనే సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్



చేశామని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా, అర్జీల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా వారంలోగా చర్యలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అర్జీలపై తీసుకున్న చర్యలు, పరిష్కార పురోగతికి సంబంధించిన వివరాలను తప్పనిసరిగా సంబంధిత పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీకి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వేకు ప్రతి మండలానికి 2 బృందాలు



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12: భూముల రీ సర్వేకు ప్రతి మండలం నుండి డిప్యూటీ తహసిల్దార్, గిర్దావర్ / సీనియర్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో సర్వేయర్లతో కూడిన 2 బృందాలను ఏర్పాటు చేయాలని చీఫ్ కమిషనర్ ల్యాండ్ రెవెన్యూ (సీసీఎల్ఏ) లోకేష్ ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ లోని సీసీఎల్ఏ కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సర్వే ల్యాండ్ రికార్డు అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సీసీఎల్ఏ మాట్లాడుతూ, ప్రతి బృందంలో సర్వేయర్, లైసెన్సుడ్ సర్వేయర్ ఉండేలా చూడాలని, సర్వే చేసే విధానం, యంత్రాల వినియోగంపై నాయబ్ తహసిల్దార్ నుండి జూనియర్ అసిస్టెంట్ వరకు అవగాహన ఉండేలా మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ ఇవ్వాలని సూచించారు. సర్వేను డీజీపీఎస్, రోవర్స్ లతో చేపట్టాలని, 22-ఏ భూములపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భూభారతిలో నవరణల దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, జాతీయ రహదారుల భూసేకరణ వేగవంతం చేయాలని ఆదేశించారు.
జిల్లా సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి, సర్వే ల్యాండ్ రికార్డ్ ఏడీ వినయ్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మండలం నుండి 2 బృందాల ఏర్పాటు పూర్తయిందని, రెవెన్యూ సిబ్బందికి శిక్షణ ఇచ్చామని, జిల్లాలో ప్రస్తుతం రీ సర్వేకు 13 రోవర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. భూభారతి దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేసి, 22-ఏ నిషేధిత భూముల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460